క్లుప్తంగా

ప్రభుత్వ విప్ పరామర్శ



పరామర్శిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ముస్తాబాద్: ముస్తాబాద్‌కు చెందిన ముత్యాల దేవేందర్ కుమారుడు సాయి కేరళలో జరిగిన ప్రమాదంలో మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుక్రవారం పరామర్శించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వొరగంటి తిరుపతి ఉన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం



తంగళ్లపల్లి: మండలంలోని గోపాలరావుపల్లె గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తంగళ్లపల్లి తహసీల్దార్ జయంత్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నర్సింహారెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నంబర్ 647లో శ్రీమహంకాళి అమ్మవారి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరారు. ఆలయ నిర్మాణానికి బెంద్రంపల్లి ఐకేపీ సెంటర్ సమీపంలో గుట్టబోరు నిరుపయోగంగా ఉందని ఆ ప్రాంతంలో స్థలం కేటాయించాలని విన్నవించారు. ఉపాధ్యక్షుడు పూర్మాని కరుణాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాసర్ల నర్సింహారెడ్డి, నాయకులు ఎల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, రాజిరెడ్డి, రాంచందర్ రెడ్డి, బాల్‌రెడ్డి, లిజిప్ రెడ్డి, సాయిరెడ్డి పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం



ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సుజాతను మండల గౌడ సంఘం నాయకులు, బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించారు. గౌడ సంఘం అధ్యక్షుడు గంట కార్తీక్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పందిర్ల లింగంగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కోల నారాయణగౌడ్, పందిర్ల సుధాకర్‌గౌడ్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎడ్ల సందీప్, నాయకులు వెంకటనర్సింహారెడ్డి, పద్మారెడ్డి, శివరామకృష్ణ, వెంకట్‌రెడ్డి, బ్రహ్మచారి, గన్న బాల్‌రెడ్డి, దేవేందర్‌లు ఉన్నారు.

బీజేపీలో చేరికలు



ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లికి చెందిన పలువురు మహిళలు శుక్రవారం బీజేపీలో చేరారు. మహిళా మోర్చా అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు కాషాయం కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారికి చెన్నమనేని దీప పార్టీ కండువాలు కప్పారు. కర్నె హరీశ, మాధవి, రజిత, జ్యోతి, లహరి, జొనకంటి తేజశ్రీ, పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు భూమి పూజ



ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాగట్లపల్లి, రాచర్లతిమ్మాపూర్ గ్రామాల్లో సీసీ రోడ్డు పనులకు శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎస్కే సాబేర బేగం భూమిపూజ చేశారు. రాగట్లపల్లిలో ఉపాధిహామీ నిధులు రూ.10లక్షలు, తిమ్మాపూర్‌లో రూ.25లక్షలతో సీసీ రోడ్లు నిర్మిస్తున్న సాబేర బేగం తెలిపారు. వైస్‌చైర్మన్ గుండాటి రామ్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, షేక్ గౌస్, గంట బుచ్చగౌడ్, మహేందర్, నరేందర్, దండు శ్రీనివాస్, దేవేందర్, బాబు, రవీందర్ పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు అపహరణ

ముస్తాబాద్: ముస్తాబాద్ శివారులోని పొలాల బోరు మోటార్ బావుల నుంచి విద్యుత్ తీగలను దొంగలు శుక్రవారం అపహరించుకుపోయారు. ఈమేరకు బాధిత రైతులు పోలీసులకు సమాచారం అందించారు. ముస్తాబాద్ శివారులోని పంటచేనుల నుంచి రాత్రి వేళల్లో గుర్తు తెలియని వ్యక్తులు తీగలను కత్తిరించుకుపోయారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు మోటార్ల వైర్లను తీసుకెళ్లడంతో బోర్లు నడిచే పరిస్థితి లేదని వాపోయారు. ఇదిలా ఉండగా రామలక్ష్మణపల్లి ఎల్లమ్మ ఆలయం నుంచి దొంగలు గంటను అపహరించుకుపోయారని గౌడ సంఘం నాయకులు తెలిపారు.





శతచండీ మహాయాగం

గంభీరావుపేట(సిరిసిల్ల): శృంగేరి జగద్గురువులు శ్రీభారతీ తీర్థ మహాస్వామి 75వ జయంతి సందర్భంగా గంభీరావుపేట మండలం లింగన్నపేటలోని హరిహర ఆలయంలో ఐదు రోజులుగా శత చండీ మహాయాగం నిర్వహిస్తున్నారు. శుక్రవారం పూర్ణాహుతి కార్యక్రమానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలు వ్యాసోజుల రామశర్మ, దేశపతి సుదర్శనశర్మ, వేదపండితులు రాధాకృష్ణశర్మల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.



టైంకు రాని బస్సు.. బడిలో ప్రార్థన మిస్సు

సిరిసిల్ల: అసలే ఎండా కాలం.. ఒంటిపూట బడి.. వేళకు వెళ్లాలంటే బస్సు రావాల్సిందే. సిరిసిల్ల ఆర్టీసీ బస్సు సమయానికి రాకపోవడంతో బడిలో ప్రార్థన మిస్ అవడంతోపాటు పాఠం కూడా మిస్‌కావాల్సిన పరిస్థితి. సిరిసిల్ల నుంచి నిత్యం తంగళ్లపల్లి మండలం మండెపల్లి మోడల్‌స్కూల్‌కు ఆర్టీసీ బస్సు వెళ్తుంది. నిత్యం ఉదయం 7.30 గంటల వరకు వచ్చే బస్సు శుక్రవారం ఉదయం 15 నిమిషాలు ఆలస్యంగా 7.45 గంటలకు వచ్చింది. బడిలో 7.45 గంటలకే ప్రార్థన ఉండగా.. ఆ సమయం వరకు పిల్లలు బస్టాండ్‌లో ఉండిపోయారు. తీరా బడికి వెళ్లేసరికి మొదటి పీరియడ్ పాఠాలు సాగుతున్నాయి. వేళకు బడి బస్సును నడపడంలో సిరిసిల్ల ఆర్టీసీ డిపో అధికారులు విఫలమవుతున్నారు. అసలే పరీక్షల కాలం ఆర్టీసీ బస్సుపై ఆధారపడితే ఆలస్యమవడం తప్పుదు అన్నట్లుగా ఉంది. బడిపిల్లలపైన నిర్లక్ష్యం వీడి వేళకు బస్సులు నడపాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయమై సిరిసిల్ల ఆర్టీసీ డిపో అధికారులను సంప్రదించే ప్రయత్నం చేయగా ఎవరూ స్పందించలేదు.

ఎల్లారెడ్డిపేట సంఘం ఉమ్మడి జిల్లాకే ఆదర్శం

• పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి



మాట్లాడుతున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం ఉమ్మడి జిల్లాకే ఆదర్శంగా నిలిచిందని చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి పేర్కొన్నారు. సంఘం కార్యాలయంలో శుక్రవారం మహాజన సభ నిర్వహించారు. ఏడాది కాలానికి సంబంధించి ఆదాయ, వ్యయాల నివేదికలు ప్రవేశపెట్టారు. చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు సహకారంతో పెద్ద ఎత్తున రుణాలు మంజూరు చేయగలిగామన్నారు. రూ.30 కోట్ల టర్నోవర్ సాధించి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే పదో స్థానంలో నిలిచిందన్నారు. నాబార్డ్, డీసీసీబీ సహకారంతో సంఘం పరిధిలో పెట్రోల్‌బంక్, రెండు గోదాములు నిర్మించుకున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు జరిగినట్లుగానే సహకారం సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని తీర్మానించారు. వైస్ చైర్మన్ జంగిటి సత్తయ్య, సంఘం డైరెక్టర్లు దొమ్మాటి నర్సయ్య, ల్యాగల సతీశ్, కోనేటి ఎల్లయ్య, నేవూరి వెంకట నరసింహారెడ్డి, గంద్ర ప్రభాకర్‌రావు, గోగూరి ప్రభాకర్‌రెడ్డి, కనకట్ల సుధాకర్, ఏఎంసీ వైస్‌చైర్మన్ రామ్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

సీఈవో బాధిత రైతులను ఆదుకోవాలి

• చందుర్తి సొసైటీ సర్వసభ్య సమావేశంలో రైతులు



వేదికపై సహకార సంఘం ప్రతినిధులు

చందుర్తి: చందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో నిర్వాకంతో నష్టపోయిన రైతులను సొసైటీ సొమ్ముతో ఆదుకోవాలని రైతులు, నాయకులు డిమాండ్ చేశారు. సొసైటీ ఆవరణలో శుక్రవారం సర్వసభ్య సమావేశంలో పలువురు మాట్లాడారు. రైతుల పేరిట డబుల్ ఖాతాలు తెరిచి సీఈవో గంగారెడ్డి అదనపు పంట రుణం తీసుకోవడంతో 150 మంది రుణమాఫీకి దూరమయ్యారన్నారు. రుణమాఫీ కాని రైతులకు న్యాయం చేసేదేవరు.. ప్రశ్నించారు. సీఈవోను సస్పెండ్ చేసి చేతులు దులుపుకుంటే సరిపోదని, ఆ డబ్బులు ఎవరూ చెల్లించాలని ప్రశ్నించారు. వడగళ్ల వానకు దెబ్బతిన్న పంటలకు పరిహారం అందేలా చూడాలని మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య కోరారు. రైతులకు తెలియకుండా సీఈవో వ్యక్తిగత రుణాలు తీసుకున్న ఆరోపణలతో 497 మంది రైతులకు 51 విచారణలో నోటీసులు జారీ చేసిన, కొందరు రైతులే బదులిచ్చారని తెలిపారు. బదుల్వివని వారు రుణాన్ని తీసుకున్నట్లు ఒప్పుకున్నట్లేనని ప్రస్తుత సీఈవో శ్రీవర్ధన్ తెలిపారు. ధాన్యం కొనుగోలు బాధ్యతలను సింగిల్ విండోలకే ఇవ్వాలని డైరెక్టర్ అంచా శ్రీహరిరెడ్డి కోరారు. చందుర్తి సింగిల్‌విండో అధ్యక్షుడు తిప్పని శ్రీనివాస్, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

పల్లెల్లో మెరుగైన సేవలందించాలి



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో రజిత

వేములవాడరూరల్: పల్లెల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి రజిత అన్నారు. మండలంలోని హన్మాజిపేట పీహెచ్‌సీలో వైద్య సిబ్బందితో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది ప్రత్యేక కృషి చేయాలన్నారు. సమావేశంలో పీహెచ్‌సీ వైద్యులు దివ్య, సూపర్‌వైజర్‌లు ఆంజనేయులు, సత్యవేద, రాజయ్య, గంగమరాజు, ప్రోగ్రాం అధికారులు ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

పాఠశాలలో చలివేంద్రం ఏర్పాటు



దాచారం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన చలివేంద్రం

ఇల్లంతకుంట: మండలంలోని దాచారం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం అదే గ్రామానికి చెందిన మారవేణి శ్రీశైలం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు చంద్రశేఖర్‌యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలగౌడ్ పాల్గొన్నారు.

పేపర్ బ్యాగులతో పర్యావరణ పరిరక్షణ



పనికి రాని పాత పేపర్లతో తయారు చేసిన బ్యాగులతో విద్యార్థులు

చందుర్తి: ప్లాస్టిక్ బ్యాగుల వినియోగంతో పర్యావరణకు పొంచి ఉన్న ముప్పును దృష్టిలో పెట్టుకుని పేపర్ బ్యాగులు వినియోగించుకోవాలని తెలుగు పండిట్ మేడికాల అంజయ్య కోరారు. పనికి రాని పాత పేపర్లతో బ్యాగుల తయారీపై చందుర్తి మండలం జోగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రెండురోజుల పాటు శిక్షణ తరగతులను ఆయన నిర్వహిస్తున్నారు. అంజయ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేసేందుకు తమ వంతు సహాయంగా పేపర్ బ్యాగులపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అంజయ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్‌రాజు అభినందించారు. ఉపాధ్యాయులు జావీద్, మహేశ్, శ్రీనివాస్, పద్మ, నర్సయ్య పాల్గొన్నారు.

నేడు ఉగాది కవి సమ్మేళనాలు

సిరిసిల్లకల్చరల్: విశ్వావసు నామ ఉగాది పర్వదినం సందర్భంగా సిరిసిల్లలోని గ్రంథాలయ భవనంలో మానేరు రచయితల సంఘం, గాంధీనగర్ హనుమాన్ మందిరంలో సిరిసిల్ల సాహితీ సమితి కవి సమ్మేళనాలు ఏర్పాటు చేసింది. మారసం ఆధ్వర్యంలో డాక్టర్ కందేపి రాణీప్రసాద్ అధ్యక్షతన జరిగే సమ్మేళనంలో మడూరి అనిత వెలువరించిన రంగుల గొడుగు కవితా సంపుటి ఆవిష్కరిస్తారని తెలిపారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పట్టణ శాఖ సారథ్యంలో ఉగాది ఉత్సవం నిర్వహిస్తున్నట్లు నగర కార్యవాహ మడుపు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. నెహ్రూనగర్‌లోని భవానీ ఫంక్షన్ హాల్‌లో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కటకం బాలకుమార్, ప్రధాన వక్తగా బూర్ల దక్షిణామూర్తి హాజరవుతారని పేర్కొన్నారు.

పంచాంగం ఆవిష్కరణ

సిరిసిల్లకల్చరల్: విశ్వావసు నామ ఉగాది పంచాంగాన్ని శుక్రవారం కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా శాఖ అధ్యక్షుడు రాచర్ల పార్థసారథి, కార్యదర్శి పరాంకుశం రమేశ్, మరింగంటి కొండమాచారి, బిట్కూరి గోపాలకృష్ణమాచారి, గొంగల్ల రవికుమార్, చర్లపల్లి సీతారాములు, పంచరత్నాల మురళి తదితరులు పాల్గొన్నారు.

భక్తుల ర్యాలీ



ఎల్లారెడ్డిపేటలో భక్తుల ర్యాలీ

ఎల్లారెడ్డిపేట: వెంకటాపూర్ గ్రామ శివారులోని ఓమౌజయ ఆశ్రమంలో ఉగాది రోజు 24 గంటలపాటు నిర్వహించే మహారుద్ర చండీయాగం సందర్భంగా శుక్రవారం రాత్రి భక్తులు భారీ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని పాత బస్టాండ్ నుంచి మార్కండేయ ఆలయం వరకు ర్యాలీ తీశారు. మహారుద్ర చండీయాగంలో పెద్దఎత్తున భక్తులు హాజరయ్యేందుకు, మహా గురువు చెప్పే ప్రవచనాలు వినాలని కోరుతూ అవగాహన కల్పించడానికి ఈ ర్యాలీ నిర్వహించారు.

వస్త్ర పరిశ్రమపై కక్ష

సిరిసిల్లకల్చరల్: మర మగ్గాల పరిశ్రమపై రాజకీయ కారణాలతో సెస్ పాలకవర్గం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని సీపీఐ పట్టణ కార్యదర్శి పంతం రవి ఆరోపించారు. గత ప్రభుత్వం తొలగించిన 50 శాతం విద్యుత్ సబ్సిడీ విషయంలో మంత్రులు స్పష్టత ఇచ్చినా ఖాతరు చేయకుండా రెండు రోజులుగా విద్యుత్ కనెక్షన్లు తొలగిస్తున్నారన్నారు.

ఫీల్డ్ ట్రిప్‌లో విద్యార్థులు



మోడల్ స్కూల్‌లో తడగొండ విద్యార్థులు

బోయినపల్లి/ఇల్లంతకుంట: జిల్లాస్థాయి ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్ ప్రోగ్రాంలో భాగంగా తడగొండ ఎంపీయూపీఎస్ విద్యార్థులు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌ను శుక్రవారం సందర్శించారు. ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు పొత్తూరులోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌ను సందర్శించారు. ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్, హెచ్‌ఎంలు సునీత, రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు జగత్పాల్, రాజు తదితరులున్నారు.

ఇఫ్తార్ విందు



ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం తరఫున ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పందిర్ల లింగంగౌడ్, ఇమామ్, గుండాడి రాంరెడ్డి, చెన్ని బాబు, బండారి బాల్‌రెడ్డి, బుచ్చాగౌడ్ పాల్గొన్నారు.

సీఎం, మంత్రుల చిత్రపటానికి క్షీరాభిషేకం

వీర్నపల్లి: గోర్ బోలి భాషను 8వ షెడ్యూల్లో చేర్చి ఆమోదం తెలిపినందుకు మండల కేంద్రంలో బంజారా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆలిండియా బంజార సంఘం అఖిలపక్షం జిల్లా నాయకుడు రాజునాయక్ ఆధ్వర్యంలో సీఎం, మంత్రుల చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



తంగళ్లపల్లి: మండలంలోని తాడూర్ గ్రామపంచాయతీ పరిధిలో సీసీ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం బీజేపీ మండలాధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో భూమిపూజ చేశారు. మాజీ సర్పంచ్ సురభి సరిత నవీన్‌రావు, మాజీ ఎంపీటీసీ ములిగె దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

వేములవాడరూరల్: మండలంలోని తుర్కాషినగర్‌లో రూ.6లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులకు నాయకులు, గ్రామస్తులు శుక్రవారం భూమిపూజ చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చొరవతో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా నిధులు మంజూరైనట్లు బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు జక్కుల తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సలీమొద్దీన్, టైసన్, గోరెమియా, రాజేశం, కమలాకర్ తదితరులు ఉన్నారు.

మెడికల్ కాలేజీకి ఆర్‌వో ప్లాంటు బహూకరణ



సిరిసిల్ల: జిల్లా మెడికల్ కాలేజీకి ఆర్‌వో వాటర్ ప్లాంటును, రిఫ్రిజిరేటర్‌ను వాణీ నర్సింగ్ హోం వైద్యులు రమణారావు, శ్రీవాణీ శుక్రవారం అందించారు. మెడికల్ కాలేజీలో వైద్యవిద్యార్థులకు శుద్ధమైన చల్లని నీటిని అందించేందుకు వీటిని బహూకరించారు. మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి లక్ష్మీనారాయణ వాణీ నర్సింగ్ హోం వైద్యులను సన్మానించారు. వైద్యులు తిరుపతి, స్వాతి, అన్వర్ ఉన్నీస సబ్రి, అలీం, మెడికల్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

అంతగిరి పోచమ్మ ఆదాయం రూ.4.64లక్షలు

ఇల్లంతకుంట: మండలం అనంతగిరి పోచమ్మ ఆలయ హుండీని శుక్రవారం అధికారుల సమక్షంలో లెక్కించారు. రూ.4,64,177 నగదు వచ్చినట్లు ఈవో మారుతీరావు తెలిపారు. ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఈవో మారుతీరావు, జూనియర్ అసిస్టెంట్ ప్రభాకర్, పంజాబ్ నేషనల్ బ్యాంకు అధికారి అప్పారావు, భక్తులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో అదనపు సిబ్బందిని నియమించాలి



సిరిసిల్లకల్చరల్: జిల్లా ప్రధానాసుపత్రిలో పడకలకు అనుగుణంగా శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బందిని నియమించాలని సీఐటీయూ జిల్లాశాఖ ప్రతినిధులు కోరారు. ఈమేరకు శుక్రవారం ఆస్పత్రి పర్యవేక్షణాధికారికి సీఐటీయూ నాయకులు ఎగమంటి మల్లారెడ్డి, కోడం రమణ వినతిపత్రం అందజేశారు.

ఎస్సీ వర్గీకరణపై హర్షం



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

వేములవాడరూరల్: వేములవాడ పరిధిలోని కోనాయపల్లి 13వ వార్డులో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కులబాంధవుల ఆధ్వర్యంలో టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు గుండా థామస్, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, జనార్దన్, రాజయ్య, దేవయ్య, మొండయ్య, మహేశ్, రమేశ్, శేఖర్, బాబు, శంకర్, శకుంతల, భారతవ్వ, సాలవ్వ, పద్మ పాల్గొన్నారు.

సాక్షి ఎఫెక్ట్..

మురుగు తొలగింపు



నిజామాబాద్‌లో పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులు

కోనరావుపేట: మండలంలోని నిజామాబాద్‌లో మురుగునీటి సమస్యను తాత్కాలికంగా పరిష్కరించారు. 'మురుగు సమస్య తీరేదెన్నడో' శీర్షికతో సాక్షిలో శుక్రవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేయించి రహదారిపై నీరు నిలవకుండా చేశారు. ఈ ప్రాంతంలో డ్రెయినేజీ నిర్మాణానికి ఉపాధిహామీ నిధులు రూ.10లక్షలు మంజూరయ్యాయని, వారం రోజుల్లో పనులు మొదలుపెడతామని అధికారి తెలిపారు.

బాగైన చేతిపంపు



బోయినపల్లిలో చేతిపంపు బాగుచేస్తున్న సిబ్బంది

బోయినపల్లి: మండల కేంద్రంలోని ప్రైమరీ పాఠశాల పరిసరాల్లో చేతిపంపు పనిచేయడం లేదని గురువారం ప్రచురితమైన సాక్షి కథనానికి అధికారులు స్పందించారు. శుక్రవారం పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ ఆధ్వర్యంలో బోర్ మెకానిక్, పంచాయతీ సిబ్బంది సంయుక్తంగా చేతిపంపును బాగు చేశారు.

వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు

కోనరావుపేట: మండలంలోని నిమ్మపల్లి శివారులో ఇరుకుగా ఉన్న వంతెన స్థానంలో పెద్ద బ్రిడ్జి నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపించినట్లు ఆర్‌అండ్‌బీ డీఈ శాంతయ్య ప్రకటనలో తెలిపారు. 'ఇరుకు వంతెనతో ఇబ్బందులు' శీర్షికతో సాక్షిలో శుక్రవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. చంద్రంపేట నుంచి మరిమడ్ల డబుల్‌రోడ్డులో 26వ కిలోమీటర్ వద్ద ఇరుకుగా ఉన్న వంతెన స్థానంలో కొత్తగా నిర్మించాలని ఉన్నతాధికారులకు నివేదికలు పంపించినట్లు డీఈ వివరించారు.